# వైద్యం..వ్యాపారం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

అది ఏ రంగమైనా వ్యాపార దృక పథంతోనే సమాజంలోకి అడుగుపెటాల్సిన పరిస్థితి ఈ క్రమంల ప్రజలకు ఎంతో ముఖ్యమైన వైద్య రంగంలోని కొందరు నిర్వాహకులు, వైద్యులు కాసుల కక్కుర్తితో పక్కదారులు తొక్కుతున్నారు. సంపాదనే ధ్యేయంగా ముందకు సాగుతున్నారు. గ్రామీణ స్థాయి వైద్యులతో కుమ్మకై అమాయక ప్రజలతో ఆటలాడుతున్నారు. గ్రామీణ ప్రజలను తమ ఆసుపత్రికి తీసుకొచ్చిన దగ్గర నుంచి అక్కడి నుంచి వెళ్లే వరకు అయ్యే బిల్లులో తగిన కమీషన్ ఇస్తూ వైద్య రంగాన్ని వ్యాపారంగా మార్చేశారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏళ్ల తరబడి ఈ దందా సాగుతుండగా..ప్రస్తుతం అది ఓపెన్ సీక్రెట్‌గా మారిపోయింది. కమీషన్ల దందాలో బాగంగా కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు రోగుల నుంచి అందిన కాడికి పిండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు జ్వరం వస్తే చాలు ఆసుపత్రులకు పరుగుపెడుతున్నారు. ఈ పరిస్థితులను ఆసరాగా తీసుకుంటున్న పలు ప్రైవేటు ఆసుపత్రుల వారు అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అవసరం ఉన్నా లేక పోయినా టెస్టులు, మందులు రాస్తూ..ప్రజల భయాన్ని సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ల్యాబ్‌లు మొదలు, మెడికల్ దుకాణాల వరకు ఇలా ప్రతీ దాంట్లో కమీషన్ దందా కొనసాగుతుండగా..ఆసుపత్రులకు వచ్చిన రోగులు, వారి కుటుంబీకులు ఆర్థికంగా చిక్కిశల్యమవుతున్నట్లు సమాచారం.

**– బిలు ్లలో కొంత శాతం కమీషన్లు అధికారులకేనా..?**

రోగిని ఆసుపత్రికి తీసుకొచ్చినందుకు, రోగిని ఆసుపత్రిలో చేర్పించాల్సి వస్తే డిశ్చార్జ్ అయ్యే సమయంలో..ఇలా పలురకాలుగా ఆసుపత్రి నిర్వాహకులు రోగికి వేసే బిల్లులో కొంత శాతం పైగా కమీషన్లకే కేటాయిస్తున్నారంటే దందా ఏ స్థాయిలో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు అంటున్నారు రోగులు. ఒక రోగిని ఆసుపత్రుల్లో టెస్టుల కోసం తీసుకెళ్తే వివిధ స్కానింగ్‌లకు అత్యధికంగా తీసుకువచ్చిన వారికి కమీషన్ పర్సంటేజీ పెరుగుతోందని సమాచారం. వీటితో పాటు ల్యాబ్‌లో నిర్వహించే పరీక్షల్లో ప్రతి పరీక్షకు కొంత శాతం, మెడికల్ దుకాణాల్లో అయ్యే బిల్లుల్లో కొంత శాత ం కమీషన్లు ముట్టజెప్తున్నట్లు తెలుస్తుండగా..ఇదే స్థాయిలో ఆయా టెస్టులు, మందులు రాసిన వైద్యులకు కూడా కమీషన్లు చేరిపోతున్నట్లు సమాచారం. అంతే కాకుండా ప్రైవేట్ వైద్యశాలలపై తనిఖీకి వచ్చిన అధికారులు ప్రైవేట్ వైద్యులు చేస్తున్న దందా బయటకు పొక్కకుండా ఉండాలంటే కూడ వచ్చిన అధికారులకు కూడ కాసులతో సరిపెట్టి సాగనంపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**– కోతల పేరుతో.. కాసుల దందా..!**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం..వారి ఆరోగ్యాల కోసం అనేక సంక్షేమ పథకాలు ..ప్రభుత్వ వైద్యశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ వైద్యశాలలు మాత్రం ప్రైవేట్ వైద్యశాల వైద్యులకు ఒక వరంగా మారిందని చెప్పవచ్చు. ఎందుకంటే నీరు పేద గర్భిణీలు కాన్పుల కోసం వస్తే ప్రభుత్వ వైద్యశాలలోని సిబ్బంది సహకారంతో కమీషన్ల ఏర చూపి ప్రైవేట్ వైద్యశాలకు పంపి కోతల పేరుతో కోట్ల ఆదాయం సంపాదిస్తున్నట్లు సమాచారం. అలా వైద్యం ముసుగులో కోతల పేరుతో కోట్లకు పడగలెత్తి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కోడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మిగనూరు నియోజక వరగంలో వివిధ మండలాల్లో, పట్టణాల్లో పనిచేసే నలుగురు ప్రధానమైన ఆశా వర్కర్లుకు కమీషన్ల ఏర చూపి ప్రభుత్వ వైద్యవాలకు పంపాల్సిన పేద గర్భిణీలను ఓ ప్రైవేట్ నర్సింగ్ హోం కు తరలిస్తూ కాసుల వర్షం కురిపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఇలా అడ్డదారిలో సంపాదించిన సొమ్ముతో భహుళ అంతస్తుల భవనాన్ని ఏర్పాటు చేసి కార్పోరేట్ వైద్యం పేరుతో దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నర్సింగ్ హోం పై పలు ఫిర్యాదు చేసినప్పటికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు చుట్టపు చూపులా వచ్చి వెళ్లుతున్నారే తప్ప పూర్తి స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఫిర్యాదు దారులు ఆరోపిస్తున్నారు. ఈ వైద్యురాలికి రాజకీయ నాయకులు, అధికారుల అండదండలు మెండుగా ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ ప్రైవేట్ నర్సింగ్ హోం లో దందా జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎమ్మిగనూరు ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుతున్నా దందా పై, ప్రైవేట్ నర్సింగ్ హోంలో జరుగుతున్న కోతలపై ప్రత్యేక నిఘా ఉంచి దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# 108వ తిరుమలగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయం

**(మొదటి పేజీ తరువాయి ) :**

ఇంతటి విశిష్టమైనటువంటి చరిత్ర కలిగి తిరుమల దేవాలయాన్ని పోలిన ఈ దేవాలయానికి సంపూర్ణ గాలి గోపురం నిర్మాణం లేదు. దూపదీప నైవేద్యం కోసం 108 ఎకరాల మాన్యం ఉంది. అదేవిధంగా దేవునికి సేవ చేసేవారికి ప్రత్యేక మాన్యాలు ఉండడం విశేషం. దేవాలయ ప్రకారం గోడ కోట గోడవలే ఉంటూ చూపరులకు ఆకర్షణగా నిలిచింది. దేవాలయనికి గోపురం లేనందువల్ల గ్రామంలో మిద్దెలపై మరో మిద్దె ఏర్పాటు చేసుకోవడానికి ఇష్టపడరు. అపచారంగా భావిస్తారు. ఈ గోపురం కల సాకారం చేసేందుకు గ్రామస్తుల అడుగులు ముందుకు పడ్డాయి. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహాయ సహకారంతో మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా చిన్న మల్లారెడ్డి, బన్నూరు నాగిరెడ్డిలు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఆశ్రయించారు. మన సమీప గ్రామస్తుడైన టీటీడీ డిప్యూటీ ఈఓ ధర్మారెడ్డి దృష్టికి గాలి గోపురం నిర్మాణ విసయం తీసుకెళ్లగా ఈ ప్రతిపాదనను ఆయన సమర్థించడంతో మిడుతూరు ప్రజల కోరిక నెరవేరనుంది. మొదట రూ.30 లక్షలు డిపాజిట్ కడితే టీటీడీ దాదాపు రూ.1.40 కోట్ల నిధులు మంజూరుచేసే అవకాశం ఉందని తెలిసింది. ఈ ప్రతిపాదన టీటీడీ పాలకమండలి దగ్గరికి వెళ్లింది. త్వరలో సంపూర్ణ గాలి గోపుర నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ వస్తున్నట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. అదేవిధంగా దుర్గంధభరితంగా మారిన దేవాలయ కోనేరును ఇప్పటికే ఎస్ఐ మారుతిశంకర్ దాతల సహకారంతో శుభ్రపరచడంతో పలువురి ప్రశంసలు అందుకు న్నారు. ఎన్నో యేళ్ల తరబడి ఎదురు చూస్తున్న గాలి గోపురం కల నెరవేరే శుభదినం ఎంతో దూరంలో లేదు. ఇదిలా ఉండగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయానికి అను సంధానమైన కోనేరుకు ఆలనాపాలనా లేక కంపచెట్లు పెరిగి, చదరం నిండుకొని దుర్గంధ భరితంగా మారి అపరిశుభ్రతకు నిలయంగా మారింది. అయితే ఎస్ఐ మారుతిశంకర్ దాతల సహకారంతో కోనేరును శుభ్రపరిచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సఫలీకృ తుడయ్యాడు. కాగా గతంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి వారు కోనేరులో పుష్కరిణి స్నానం ఆచరించేవారు. కాలక్రమేనా కోనేరు నిరుపయోగంగా మారడంతో సంప్రదాయంగా జరిగే పద్ధతులతో పాటు పుష్కరిణి స్నానం నిలిచిపోయింది. అయితే ఎస్ఐ తర్వాత కోనేరు పరిశుభ్రం కావడంతో తిరిగి స్వామి అమ్మవార్ల పుష్కరిణి స్నానం మొదలయ్యాయి. ఎన్నో సంవత్సరాల తర్వాత ఈ సంప్రదాయం తిరిగి మొదలవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అయితే కోనేరు పరిశుభ్రమైతే దేవాలయానికి గాలిగోపురం నిర్మాణం జరుగుతుందని విషయం ప్రచారంలో ఉంది. ఇక్కడ కోనేరు పరిశుభ్రత పనులు మొదలవగానే అక్కడ దేవాలయం నూతన గాలిగోపురం నిర్మాణానికి సంబంధించిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. త్వరలో మిడుతూరు వాసుల కల నెరవేరనుంది.

# ప్రతిభకు పురస్కారాలు

**– యూపిఎస్‌సి, ఏపీపీఎస్‌సి కోచింగ్‌కు ఆర్థికంగా నిధులు**

**నంద్యాల విద్య, జూన్ 4, ప్రభాతవార్త:** సేవ చేయాలనే తలంపుతో ఉన్న గ్రామానికి సామాజిక సేవా దృక్పదంతో పద్మశాలీయ సామాజికవర్గంలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు సాధించిన అత్యధికమార్కులతో ఎన్నుకున్న విద్యార్థులకు పద్మశాలీయ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు పబ్బు తులసి కృష్ణ అధ్వర్యంలో వెండి మెమొంటోలు, పుస్తకాలు అందజేశారు. ఆదివారం భవానాబుషి దేవాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 10వ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థిని విద్యార్థులకు మెడిసిన్, ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వారి ఆర్థిక పరిస్థితి చదువుకోలేనంత దీనంగా ఉండడంతో ఒక్కొక్క విద్యార్థికి రూ.10 వేలు అందిస్తున్నామని ట్రస్ట్ వ్యవస్థాపకులు తులసి కృష్ణ పేర్కొన్నారు. ఈసేవా ట్రస్ట్ కార్యక్రమాన్ని 2016 నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే విద్యాసంవత్సరం 2023-24 నుంచి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ధరఖాస్తు చేసుకొని అర్హులైన ఆర్థికంగా వెనకబడిన వారికి కోచింగ్ ఏర్పాట్లకు కూడ చేయూత ఇస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని పద్మశాలీయ సామాజికవర్గం విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశానికి కోటా బాల వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. శ్రీఆంజనేయస్వామి ట్రస్ట్ చైర్మన్ చెన్నా వెంకటేశ్వర్లు, కర్నూలు జిల్లా పద్మశాలీయ అధ్యక్షులు భీమనిపల్లె వెంకటసుబ్బయ్య, రాయలసీమ పద్మశాలీయ సంఘ ఉపాధ్యక్షులు పుత్తా రామకృష్ణ, గాజుల శంకర్, జిల్లా పద్మశాలీయ కార్యనిర్వాహకులు సాధు సూర్యనారాయణ, సాధు రామయ్య, భీమునిపల్లె సుబ్బరాయుడు, ఇతర సామాజిక పెద్దలు అనంతరం పబ్బు మహేష్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# నేడు స్పందన కార్యక్రమం

**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్త:**

ప్రజల నంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం పట్టణంలోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ ఆదివారం తెలిపారు. స్పందన కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు జిల్లా అధికారులందరు హాజరు కావాలని కలెక్టరు తెలిపారు. అలాగే జిల్లా కే ంద్రంతో పాటు మండల,నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ యధాతదంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. స్పందన కార్యక్రమంలో గత వారం నుంచి వినూత్న రీతిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని ఇందుకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని ఆయన అదేశించారు.

# పేదోడి సొంతింటి కల నేరవేర్చిన ముఖ్యమంత్రి

**నంద్యాల క్రైం, జూన్ 4, ప్రభాతవార్త:**

పేదోళ్ళ సొంతింటి కల నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని శిల్పా నాగిని రవిసింగారెడ్డిలు పేర్కొన్నారు. దేశ చరిత్రలో సువర్ణ అక్షరంలతో లిఖీంచబడిన ఘట్టమని ఆమె తెలిపారు. ఆదివారం 47వ వార్డులో ఆమె చేతులమీదుగా వైస్ చైర్మన్ పాంషావలి, ఆ వార్డు కౌన్సిలర్‌తో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పేదలకు అండగా నిలిస్తుందని తెలిపారు. పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సంక్షేమ పథకాలని గుర్తుచేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. అర్హులైన పేదలకు ఇంటిస్థలాలనుఇచ్చే విధంగా రూపకల్పన చేసిన నేత అని కొనియాడారు. ఎంతో మంది ఇళ్లు లేని నిరుపేదలు ఉన్నారని ప్రభుత్వం ఇళ్ళపట్టాలు ఇవ్వాలని సంకల్పంతో కార్యక్రమాన్నిచేపడితే చివరికి ఆ ఇళ్ళస్థలాలపై తెదెపా నేతలు కోర్టుకు వెళ్లడంతో స్థలాలు నిలిచిపోయాయని స్పష్టం చేశారు. కోర్టులో పేదవారి పక్షంగా సంచలనాత్మకమైన తీర్పును కోర్టు ప్రకటించిదని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా కౌన్సిర్లు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ వద్దు

**శిరివెళ్ల, జూన్ 4, ప్రభాతవార్త:**

కుల మత రాజకీయవర్గ పార్టీలకతీతంగా వ్యవహరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ వద్దని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వక్ఫ్‌బోర్డు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బస్సాపురం అబ్దుల్ సలాం సూచించారు. శిరివెళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సురేష్‌ను ఆలయ చైర్మన్‌రెడ్డి దాదిరెడ్డి తిమ్మారాయుడు వైస్ ప్రసిడెంట్ బస్సాపురం ఇంతియాజ్ తదితరులతోకలిసి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. విధి నిర్వహణలో బంధుప్రీతి రాగద్వేషాలకు తావులేకుండా శాంతిభద్రతల పరిరక్షణలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా మండల వ్యాప్తంగా క్రైం రేటు తగ్గించేదుకు కృషిచేయాలని అబ్దుల్ సలాం కోరారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు శాంతిభద్రతల పరిరక్షణకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఈసందర్భంగా అబ్దుల్ సలాం సూచించారు.

# శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్04, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. తరువాత కార్యక్రమంల నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

# వెంకటరాముడుకి నివాళీలు అర్పించిన మాజీ ఎమ్మేల్యే

**వెలుగోడు, జూన్ 4, ప్రభాతవార్త:** జీవిత ఖైది తెలుగు వెంకటరాముడు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదివారం మృతుని ఇంటికి వెళ్ళి మృతదేహాన్ని సంధర్శించి ఘన నివాళీలు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మేల్యేతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**సుధీర్‌ను పరామర్శించిన మాజీ ఎమేల్యే :** ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకుంటున్న సుధీర్‌ను మాజీ ఎమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చిన తెలిపాలన్నారు.

# కన్నుల పండువగా వెంకటేశ్వర, పద్మావతి అమ్మవారి విగ్రహాల ఊరేగింపు

**ఆదోనిటౌన్, జూన్04, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సేవకుల కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు భీమిరెడ్డి, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణసింగ్, జి.సత్యనారాయణ, నామాల చిన్న నరసప్ప, చిన్నబసప్ప, విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు బసవన్నగౌడ్, కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళ ఆంజనేయస్వామి దేవాలయంలో సత్యనారాయణస్వామి వ్రతం, అన్నదాన కార్యక్రమం శ్రీవారి సేవకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అనంత మంగళ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రముఖ పురవీధుల్లో వెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారి విగ్రహాలను ఘనంగా ఊరేగించారు. ప్రముఖ రాజకీయ నాయకులు విట్టా రమేష్, గుడిసె క్రిష్టమ్మ, ప్రకాష్‌జైన్, మల్లప్ప, శ్రీకాంత్‌రెడ్డి, నీలకంఠప్ప, శ్రీవారి సేవకులు, పరిషత్ నాయకులు, భజరంగదళ్ నాయకులు, ప్రముఖ రాజకీయ నాయకులు, శ్రీవారి భక్తాదులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైద్యశిబిరం విజయవంతం..

**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 04, ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలోని గుడికల్ రోడ్డు నందు ఉన్న శ్రీ మల్లికార్జున ఆర్థోపెడిక్ హస్పటల్ నందు మొదటి వార్షికోత్సవం సంధర్భంగా ఆదివారం ఉచితంగా న్యూరోపతి టెస్ట్, బిఎండి టెస్టలు విజయవంతం చేశారు. ఈసంధర్భంగా ఆర్థోపెడిక్ వైద్యులు మల్లికార్జున మాట్లాడుతూ వైద్యశాలను ఏర్పాటు చేసి సంవత్సరం అయినందు వల్ల రోగులకు ఉచితంగా టెస్టలు చేయడం జరిగిందన్నారు. ఎముకలు, నరాల వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వైద్య చికిత్సలు నిర్వహించుకున్న వారు వైద్యులపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైద్యశాల మేనేజర్ నరసింహులు, యాపిల్ అధినేత భీరప్ప, ఫీజియోథెరేపిస్ట్ శ్రీదేవి, వైద్యశాల సిబ్బంది రాఘవ, వినోద్, యువరాజ్, మేరి , లత, సరోజ, దీవెన, మౌనిక పాల్గోన్నారు.

# రూ.10కోట్లతో ఉడాయించిన వ్యాపారి

**చాగలమర్రి, జూన్4, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని గాంధీ సెంటర్‌లో గత 40 సంవత్సరాలుగా నడిపిస్తున్న శ్రీరామ ట్రేడింగ్ ఎరువుల దుకాణం యజమాని వంకధార సుబ్బారావు రైతులు,వ్యాపారుల నుంచి దాదాపు రూ.10కోట్ల వరకు అప్పు రూపంలో తీసుకుని ఉడాయించాడు. గత కొద్ది రోజులుగా దుకాణం మూసివేసి బాధితుల ఫోన్లు ఎత్తకపోవడంతో ఆదివారం పట్టణంలోని పాతబస్టాండ్ ఆవరణంలో బాధితులంతా గుమికూడి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ చాగలమర్రి మండలంలోని చుట్టు పక్కల గ్రామాలకు చెందిన దాదాపు వంద మంది దాకా రూ.10కోట్ల మేర అప్పులు ఇచ్చారన్నారు. ఈ అప్పులు తీసుకుని ఉడాయించి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. ఇప్పటికే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని త్వరలో కలెక్టర్, ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**కౌతాళం, జూన్04, ప్రభాతవార్త ;** మండలంలోని పరిధిలోని ఓబుళాపురం, కామవరం, ఉప్పరహాల్, బాపురం, హళ్వి, నదిచాగి గ్రామాల్లో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గ్రామస్తులు ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబుళాపురం, రామాంజనేయులు అనే రైతు ఎద్దు ముందు రావడం జరిగింది. అలాగే రన్నింగ్, గుండు ఎత్తడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు, పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈర్నపాడు మద్యం దుకాణంపై ఎందుకంత ప్రేమ..

**–పట్టించుకొని ఎక్సైజ్‌శాఖ అధికారులు**

**బండిఆత్మకూరు, జూన్ 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే మద్యం దుకాణాలు మండల కేంద్రంలోని బండిఆత్మకూరు, సంతజూటూరు, చిన్నదేవులాపురం, ఈర్నపాడు గ్రామాలలో మద్యం దుకాణాలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మండలంలోని బండిఆత్మకూరు, సంతజూటూరు గ్రామాలలో ఉండడంతో గ్రామ ప్రజలు ఫిర్యాదుల మేరకే ఊరు చివరకు మార్చడం జరిగింది. అలాగే ఈర్నపాడు గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఊరి వెలుపలకు మార్చకపోవడం అంతర్యమేమిటని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా మార్చకపోవడంపై ఎక్సైజ్ అధికారుల ప్రవర్తనపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. రోడ్డుపై ఇష్టానుసారంగా మోటర్ సైకిళ్ళు పెట్టడం, ఉదయం, సాయంకాల సమయాల్లో పాఠశాల వాహనాలకు ఇతర వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. మద్యం దుకాణం బస్టాండ్ అవరణలో ఉండడం చుట్టుపక్కల దుకాణాలలో మద్యం బాబులు ఎక్కువ కావడంతో చుట్టుప్రక్కలున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. మద్యం బాబులు ఇష్టానుసారంగా పగలు రాత్రి తేడా లేకుండా మద్యం షాపుల వద్ద పదుల సంఖ్యలో గుమికూడడం తప్పతాగి దారిపోయే వారిని అటకాయించడం వారి చేష్టలతో గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ అవరణలోనే మద్యం దుకాణాలు ఉండడంతో దాని చుట్టు ఉన్న దుకాణాలు ఉండడంతో గ్రామానికి వచ్చే కొత్తవారు మందుబాబుల వికృతచేష్టలతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రి విధులు ముగించుకొని, పట్టణం నుంచి వచ్చే మహిళలు ఇళ్ళకు చేరుకుంటున్న సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నివాసాల మధ్య ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాన్ని తొలగించాలని గ్రామస్థులు, ఈవిషయంపై జిల్లా కలెక్టరు దృష్టిసారించి మద్యం దుకాణాన్ని గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు మహిళలు, విద్యార్థులు, వాహనదారులు కోరుతున్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం

**నంద్యాల హాస్పటల్, జూన్ 4, ప్రభాతవార్త:** స్టార్ సొసైటి అధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దేం దుక ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని స్టార్‌సొసైటి అధ్యక్షురాలు వై రాజేశ్వరమ్మ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవం దృష్టిలో ఉంచుకొని ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోష్ అవశ్యవిద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కొరకు వారి సమక్షంలో ప్లాస్టిక్ వ్యర్థాలనుసేకరించి కాల్చివేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలుగుతుందని వీలైనంతవరక ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. హాస్టల్ వార్డన్ నాగలక్ష్మీ, ఎన్ఐపి రాజు, లక్ష్మీదేవి, సుబ్బరాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకే జూనియర్ లెక్షరర్‌లుగా పదోన్నతి కల్పించాలి

**నంద్యాల విద్య, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న జూనియర్ లెక్షరర్ పోస్టులను పదోన్నతుల ద్వారా ఉపాధ్యాయులకు కల్పించాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అసోసియేట్ అద్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మేకల సుబ్బన్న అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులకు జెఎల్ ప్రమోషన్ ఇవ్వాలని నాన్ టీచింగ్‌స్టాఫ్‌కు జెఎల్‌గా పదోన్నతి కల్పించడం దారుణమన్నారు. బోధనలో వున్న ఉపాధ్యాయులకు మాత్రమే జూనియర్ లెక్షరర్‌లుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. పదోన్నతుల్లో రూల్ అఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. పదోన్నతులు, మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని కొత్త జిల్లాలను యూనిట్‌గా తీసుకొని పదోన్నతులు, బదిలీలుచేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకుండా చూడాలన్నారు. యాప్‌లతో ఉపాధ్యాయులను ఇబ్బందులు పడుతున్నా రన్నారు. గత హైస్కూల్‌లో ఒక క్లర్క్‌ను అటెండర్‌ను నియమించాలని మధ్యాహ్నభోజన పథకాన్ని సచివాలయ సిబ్బందికి అప్పగించాలన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎలు, పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, జిల్లా అదనపు కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు దేవేంద్రుడు, భాస్కర్, కార్యదర్శులు రాజశేఖర్, హరికృష్ణ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి

**కల్లూరు, జూన్ 4, ప్రభాతవార్త:**

మండలంలో ఏరువాక పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం కె మార్కాపురం గ్రామంలో పాణ్యం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గౌరు చరితారెడ్డి ఏరువాకలో పాల్గొని కాడి ఎద్దులను కదిలిస్తు గొర్రుతోలుతూ రైతులను ఉత్సాహపరిచారు. ఈసందర్భంగా రైతులకు నియోజకవర్గ మండల గ్రామాల వారికి ప్రజలకు మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్య క్రమంలో మండల అధ్యక్షుడు రామాంజనేయులు, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, సల్కపురం దేవేందర్‌రెడ్డి, పెద్దకొట్టాల రంగారెడ్డి, పాండు నాయుడు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ ఏజెన్సీ నిలువు దోపిడీ

**పత్తికొండ, జూన్4, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణం మరియు మండలంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ వారు నిలువుదోపిడీ చేస్తున్నారని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సి.సి.రంగన్న,లీగల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భాస్కర్ భారత్ గ్యాస్ ఏజెన్సీని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు బీజేపీ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ 30కిలోమీటర్ల పరిధిలో ఉన్న వినియోగదారులందరికి భారత్ గ్యాస్ సిలిండర్లను ఉచితంగా డెలివరీ చేయాల్సిందిపోయి ఒక్కొక్క సిలిండర్ పై రూ.50లు వసూళ్లు చేస్తు నిలువుదోపిడీ చేస్తున్నారని వారు ఆరోపించారు. ఎన్నోసార్లు అధికారులకు విన్నవించినా పెడచెవిన పెడుతున్నారని అధికారులు వారి నుండి మాముళ్ల తీసుకుంటూ ఏజెన్సీ నిర్వాహకులతో చేతులు కలిపారన్న అనుమానాలు కలుగుతున్నాయని వారు ఆరోపించారు. భారత్ గ్యాస్ వినియోగదారులు దగ్గర నుండి డబ్బులు వసూళ్లు చేస్తూ నిలువుదోపిడీ చేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు ఈ విషయం తెలిసినా కూడా మొద్దు నిద్ర పోతునారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ వసూళ్ల పై సంబంధిత చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో కోరారు. దీని పై సంబంధిత అధికారులు స్పందించకపోతే అందరిని సమీకరించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని వారు హెచ్చరించారు.

# ప్రతివిద్యార్థికి పుస్తకాలు అందజేసేందుకు శ్రీకారం

**పగిడ్యాల, జూన్ 4, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలు ప్రారంభము ముందుగానే అయా పాఠశాలలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందజేసేందుకు శ్రీకారం చుట్టామనీ మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు. పగిడ్యాల మోడల్‌స్కూల్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికలపాఠశాల విద్యార్థినీలకు అదివారం పుస్తకాలు ప్రత్యేక వాహనంలో పంపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సుభాన్ మాట్లాడుతూ అయా పాఠశాలలకు ప్రత్యేకమైనా వాహనంలో విద్యార్థులకు మంజూరైన కిట్లను అందజేస్తమన్నారు. మండలంలో 20 ప్రాథమిక పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలు, 4 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 1,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురురకుల పాఠశాల, 1 .కేజీబివి పాఠశాల మొత్తం 29 పాఠశాలలకు పాఠ్యపుస్త కాలు మంజూరు కావడం జరిగిందన్నారు. 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న 3503 మంది విద్యార్థులకు 23వేల పుస్తకాలతోపాటు మూడు జతల బట్టలు, 2181 బెల్టులు, 1వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 196 పిక్టోరియల్ డిష్నరీలు, 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 388 అక్స్‌ఫర్డ్‌డిష్నరీలు అందజేస్తున్నామన్నారు. 7వేల పుస్తకాలురావలసి వుందనీ అందజేస్తామనీ మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు. ఎంఐఎస్, డిటీపి, సిఆర్‌పిఎస్, ఐఈఅర్‌టి, పిఆర్‌టిలు పాల్గొన్నారు.

# ప్రాణాలు హారించే ప్లాస్టిక్ మనకు వద్దు

**ఆత్మకూరు, జూన్ 4, ప్రభాతవార్త:** మనుషుల ప్రాణాలు హారించే ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేదిద్దామని కళాకారులు పాటల రూపంలో ప్రజలను చైతన్యం చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో కళాకారులు ఆక్సిజన్ అంధించే చెట్లను కొట్టేసి ఆక్సిజన్‌కు దూరం అవుతున్నామని, ప్లాస్టిక్ వాడకం వలన వచ్చే అనర్థాలను వారు ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్లాస్టివాడకాన్ని నిషేధించిందని దీనికి అందరు సహారించాలని తెలిపారు.

# బదిలి అయిన మున్సిపల్ మేనేజర్‌కు సన్మానం

**నందికొట్కూరు, జూన్ 4, ప్రభాతవార్త:** సాధారణ బదిలలో భాగంగా గత ఆరు సంవత్సరాలుగా మున్సిపల్ మేనేజర్‌గా కొంత కాలం కమీషనర్‌గా పని చేసిన శ్రీమతి బేబి ఎమ్మిగనూరుకు బదిలి కావడంతో పట్టణ సచివాలయాల సిబ్బంది మున్సిపల్ కార్యాలయంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ఎక్కడ విధులు నిర్వహించిన ప్రజలకు అనుగుణంగా పని చేస్తే అదే గుర్తింపు అని నాకు ఆరు సంవత్సరాలు నందికొట్కూరు ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగడం అదృష్టమని ఆమె తెలిపారు. సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట

**:–రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలి**

**:–తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి**

**మాలపల్లి(మంత్రాలయం), జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం ఎప్పటికీ పెద్దపీట వేస్తుందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యువజన దివాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో ఏరువాక పౌర్ణమి పర్వదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా దివాకర్‌రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతంపలికారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గువ్వల భీమన్న పొలంలో ఎద్దులతో నాగలి కట్టి దుక్కిదున్ని రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా రైతులకు ప్రతి సంవత్సరానికి రూ.20,000 అందజేస్తామని చెప్పారన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునేది టిడిపి ప్రభుత్వమే అని సెలవిచ్చారు. కాబట్టి రైతులందరూ పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పన్నగ నాగసేన స్వామి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, చావడి వెంకటేష్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, వగరూరు అబ్దుల్‌సాబ్, పవన్‌కుమార్‌రెడ్డి, రాగన్న, రోగప్ప, చంద్ర, వీరేష్, లక్ష్మణ్ణ, జెట్టి వీరేష్, రాజశేఖర్, అంజి, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలి

**నందికొట్కూరు, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా పట్టణ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో ఇప్పటికే చాల మంది గృహ నిర్మాణాలు పూర్తి జీవిస్తున్నారని అయితే అక్కడ కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీధిలైట్లు లేక పోవడంతో రాత్రులందు బయటికి రాలేక పోతున్నామని వెంటనే వీధిలైట్లు వేయాలని లబ్ధిదారులు కోరారు. అలాగే పట్టణాకి దూరంగా ఉండడంతో ఆటో నిర్వాహాకులు ఇష్టానుసారంగా దాదాపు వంద రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జగనన్న కాలనీల వద్ద ఆర్టీసి అధికారులు బస్సులకు రిక్వెస్టు స్టాప్ పెట్టాలని దీంతో కాలనీ వాసులు పట్టణంలోకి రావడానికి పోవడానికి అనుకూలంగా ఉంటుందని వారు కోరారు.

# దుకాణాలను వెంటనే ప్రారంభించాలి

**– సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ**

**ఆలూరు, జూన్ 4, ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన దుకాణాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని జ్యోతిబసు భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశాన్ని నాయకులు మైనా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధాకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు కూరగాయల మార్కెట్ స్థలంలో దాదాపు రూ.1కోటి20లక్షలతో 27దుకాణాలు నిర్మాణం చేపట్టారన్నారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయం ముందు దాదాపు రూ.80లక్షలతో 18దుకాణాలు నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నా అధికారులు, నాయకులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను వృధాగా ఉంచడం అది కూడా అధికార పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్‌ల మధ్య పంపకాలు కుదరకపోవడం వలన ప్రారంభానికి నోచుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారన్నారు. ప్రేక్షకపాత్ర వహించకుండ ఓపెన్ టెండర్ వేయించి వెంటనే షాపులను ప్రారంభించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూరగాయల మార్కెట్‌లో ఉన్న దుకాణాలను, ఎంపిడిఓ కార్యాలయం ముందున్న దుకాణాల టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని లేనిపక్షంలో ప్రజానీకాన్ని సమీకరించి ప్రజల చేత ప్రారంభింపచేయిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ షాకీర్, పార్టీ సీనియర్ నాయకులు నారాయణస్వామి, తిమ్మప్ప, నాగరాజు, గోవర్ధన్ తదితరులున్నారు.

# విద్యార్థులు గ్రంథాలయం వెళ్లడం అలవాటు చేసుకోవాలి

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల, జూన్ 4, ప్రభాతవార్త :** విద్యార్థులు గ్రంథాలయం వెళ్లడం అలవాటు చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. అదివారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయం వెళ్లి పుస్తకాలు చదవడం వల్ల కొత్త కొత్త విషయాలు తెలుస్తాయన్నారు. ఇప్పుడు విద్యార్థులకు నీతి కథలు పురాణ కథలు చెప్పేవారు లేరన్నారు. కావున విద్యార్థులు గ్రంథాలయం రావడం వల్ల నీతి కథలు పురాణ కథలు చదువుకొనే అవకాశం వుంటుందనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. క్యారమ్స్, చెస్, క్రికెట్ మొదలగు అటలు విద్యార్థులు అడటం జరిగింది, ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ విద్యార్థులు 16మంది పాల్గొన్నారు. విద్యార్థులకు స్వీట్స్, చాక్‌లెట్లు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ పంపిణీ చేశారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్04, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీసూర్యనృత్యనికేతన్, కాకినాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహగణపతి, శజశఫ:చాక్షరీస్తోత్రం, కాలభైరవాష్టకం, శ్రీనటరాజం, ఓం నమ:శివాయ తదితర గీతాలకు కావ్యశ్రీసుమ, సాయిలిఖిత ,వై.భవ్యశ్రీ, నాగష్టవల్లిక, శివాని తదితరులు నృత్యప్రదర్శన చేసారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రైవేట్ అసుపత్రి

- పాపను కిరణ్ అసుపత్రి నుంచి మెడికవర్ ఆసుపత్రికి పంపిన డాక్టరు
- తూకం తక్కువ ఉందని వైద్యం కోసం వచ్చిన దంపతులు
- మెడికవర్ ఆసుపత్రి చెప్పేదోకటి చేసేది మరోకటి
- వైద్యంకోసం రోజుకు రూ.3540 - 23 రోజుల్లో రూ.4 లక్షలు స్వాహా
- ఆరోగ్యశ్రీ కింద వైద్యం, ప్రజల దగ్గర నుంచి పైసలు వసూలు

**కర్నూలు క్రైం, జూన్ 4, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా డోన్ పట్టణానికి చెందిన రమేష్ కావ్య దంపతులు కర్నూలు నగరంలోని కిరణ్ అసుపత్రిలో గత నెల 12వ తేది జాయిన్ అయి సిజరిన్ చేసిన తరువాత అడపిల్ల జన్మించింది. పుట్టిన పిల్ల నెలలు నిండకముందే పుట్టడంతో పాప బరువు తక్కువగా ఉందని కర్నూలు నగరంలోని మెడికవర్ అసుప త్రిలో వైద్యచికిత్స నిమిత్ _ం చేరారు. కన్నతల్లిదండ్రుల ప్రేమను క్యాష్ చేసుకోవాలని చూసిన ఆసుపత్రి యాజమాన్యం 8 నెలల్లో పుట్టిన పాప బరువు తక్కువగా ఉండడంతో ముందుగా మూడు లేదా ఆరురోజులు చికిత ్స ఇవాల్సి ఉంటుందని రోజుకు రూ.3,540 నుండి ఖర్చు అవుతుందని తెలిపారు. అయితే మెడికవర్ అసుపత్రిలో 23 రోజుల పాటు వైద్య చికిత్స అందించారు. ఈక్రమంలోమొత్తంగా రూ.4 లక్షలకు పైగా వసూలు చేశారని పసిపాప తల్లిదండ్రులు అరోపించారు. ఈఆసుపత్రి నందు బయట ధరల కంటే భారీగా వసూలు చేస్తు ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారని అవేదన చెందారు. మరో వైపు ఇంకా రూ.49 వేలు చెల్లిస్తేనే పాపను ఇస్తామని ఆసుపత్రి సిబ్బంది చెప్పడంతో తల్లిదండ్రులు దిగ్భాంతికి గురయ్యారు. దీంతో తల్లిదండ్రులు ఉన్న డబ్బు మొత్తం చెల్లించడం జరిగిందని ఇక చెల్లించ లేమని కన్నీటి పర్యంతమయ్యారు. ఆసుపత్రులలో ఇదేతంతు ఉండవచ్చని మాలాంటి పరిస్థితి వేరొకరికి జరగకూడదని ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్పొరేట్ అసుపత్రులపై ప్రతే ్యక దృష్టిసారించి ప్రజలు దోపిడికి కాపాడాలని కోరుతున్నారు. చివరకు రూ.15 వేలు చెల్లించిన పిదప ఆసుపత్రి సిబ్బంది పసిపాపను తల్లిదండ్రులకు అప్పగించినట్లు వారు

## సమస్యల పరిష్కారానికి ఉద్యమమే శరణ్యం

-ఈనెల 5 నుంచి ఫ్యాప్టో ఉద్యమం ఉధృదం

**నంద్యాల టెక్కె, జూన్ 4, ప్రభాతవార్తః** ప్రభుత్వంపై ఉపాధ్యాయుల ఐక్యసంఘ పోరాట సమితి అయిన ఫ్యాప్టో అధ్వర్యంలో ఆరుదశల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నట్లు నంద్యాలజిల్లా ఫ్యాప్టో చైర్మన్ మాధవస్వామి, జిల్లా సెక్రెటరీ జనరల్ సుబ ్రన్నలు పేర్కొన్నారు. ఆదివారం ఫ్యాప్టో అధ ్వర ్యంలోని ఎస్టీయు రా ష్ట్ర బాధ్యుడు గోపాలకృష్ణ, ఏపీటిఎఫ్ తరుపున శివయ్య, రామచంద్రారెడ్డి, యూటిఎఫ్ తరుపున జాకీర్ ఉశేన్, ఎస్సీ, ఎస్టీఉపాధ్యాయ సంఘ నాయకులు లక్ష్మణ్‌నాయక్, రూటా నాయకులు జామాన్‌లు పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5వ తేది నుంచి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నట్లు 6వ తేదిన జిల్లాకలెక్టరుకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంచేపట్టినట్లు వారు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు ఎక్కడికక్కడే ఉండిపోయాయన్నారు. ఉపాధ్యాయులపై కక్షసాధింపు దోరణి చేపట్టి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎలు, బకాయిలు, పెన్షనర్లకు రావాల్సి న డిఆర్ బకాయిలు రావడం లేదని జీతాలు, పెన్షన్లు 1వ తేది వేయడం లేదని అరోపించారు. 3, 4 5 తరగతులు ఉన్నత పాఠశాలల్లో విలీనంతో విద్యావ్యవస్థ నీరుగారిపోతుందన్నారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమమే శరణ్యమని భావించి దశలవారిగా ఫ్యాప్టో అధ్వర ్యంలో ఉద్యమాలకు నడం కట్టినట్లు వారు పేర్కొన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు

- ప్రతిరైతు పంటల దిగుబడికి ఏరువాక పౌర్ణమి : మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల విద్య, జూన్ 4, ప్రభాతవార్తః

రాష్ట్రంలోని ప్రతి రైతు ఆనందంగా ఉండేందుకు టిడిపి ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని టిడిపి ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా భూమా అధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పాలాభిషేకం చేశారు. నాగలి,భూమాత ఎద్దులకు పూజలు చేసి ప్రతిరైతు తమ వ్యవసాయ పనులు ప్రారంభించే శుభదినం ఏరువాక ఈ ఏడాది రైతులు పంటలు బాగ పండాలని టిడిపి కోరుకుంటుందన్నారు. నంద్యాల నియోజకవర్గంలో టిడిపి మ్యానిఫెస్టోలో ప్రతి ఏడాది రైతులకు రూ.20 వేలు పెట్టుబడి సాయం కింద ఇచే ్చందుకు ప్రకటించామని రైతులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని తెలిపారు. రైతులు అభివృద్ధి అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుకు అనుగుణంగానే టిడిపి మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. నందా ్యల నియోజకవర్గంలోని గోసా ్పడు, నంద్యాల రైతు నాయకులు కానాలపల్లె లక్ష్మీరెడ్డి, పెద్ద కొట్టాల కొండారెడ్డి, చింతకుంట్ల విశే ్వర్‌రెడ్డి, మంజుల సుబ్బరాయుడు, సగినాల తిమ్మయ్య, జయప్రకాష్, పుసులూరు పుసులూరుకు చెందిన రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో మృతిచెందిన వారికి నివాళి

ఎమ్మిగనూరు అర్బన్, జూన్ 04, ప్రభాతవార్తః

ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదంలో దాదాపు 300 పైగా మృతి చెందిన కుటుంబాలకు, వెయ్యికి పైగా క్షతగాత్రులతో గాయపడిన వారికి ఆదివారం యువత, నాయకులు, జర్నలిస్టులు నివాళి అర్పించారు. పట్టణంలోని సోమప్ప సర్కిల్ నందు కొవ్వొత్తులతో ర్యాలీగా ప్లకార్డులతో నినాదాలు చేస్తూ మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ ప్రమాదం సంబవించిన ప్రాంతంలో క్షతగాత్రులకు యువత ముందుండి రక్తదానాలు చేయడం భారతదేశ గొప్పతనంగా భావించారు. ప్రమాదంలో గాయపడిన వారికి యువత ముందుండి ఇలాంటి సహయ సహకరాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ దయాసాగర్, రామకృష్ణ, మధుబాబు, ఖాశీం, వీరేష్ యాదవ్, షబ్బీర్, గిరి, జర్నలిస్టులు పరమేష్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇలియాజ్ బేగ్ ఆకస్మిక మృతి

– నివాళులర్పించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, జూన్4, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన కీ.శే.రెడ్డి అబ్బాస్ బేగ్ కుమారుడు ఇలియాజ్ బేగ్(64) ఆకస్మికంగా ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మృతుని నివాసం వద్దకు వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీసీ రాజారెడ్డి వెంట పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, విష్ణువర్ధన్‌రెడ్డి, ఖైదర్ అలీ, సాధక్ తదితరులు ఉన్నారు.

## రైతులు లేకుంటే రాజ్యం లేదు-హెల్పింగ్‌హ్యాండ్స్

**వెల్దుర్తి, జూన్4, ప్రభాతవార్త :** రైతులు లేకుంటే రాజ్యం లేదని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా ఎర్రకత్వ, మల్లెపల్లి గ్రామాలకు చెందిన రైతులు ప్రభా కర్, మౌలాలిలను శాలువతో హరిసింహానాయుడు కమిటీ సభ్యులతో కలిసి సత్కరించారు. దేశానికి వెన్నముక రైతన్న అన్నారు. రైతులను గౌరవించాలన్నారు. రైతులకు ప్రతినెల రూ.5వేల ఫించన్ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. ఈ ఏడాది వానలు బాగా పడి పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, ఖాదర్‌బాష, రామాంజనేయులు, అరుణ్‌కుమార్, మహేంద్ర, పింజరి పెద్దయ్య, రామక్రిష్ణారెడ్డి, మల్లికార్జునరెడి తదితరులు పాల్గొన్నారు.

## 6వ తేది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**బనగానపల్లెరూరల్, జూన్4, ప్రభాతవార్త:** ఈనెల 6వ తేదిన బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2022-2023 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి మండలస్థాయిలో, పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ నా తల్లిదండ్రులైనా కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం 2022-2023 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో మండలస్థాయి, పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతోపాటు పారితోషం 6వ తేదిన అందజేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ మేరకు మండలస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు రూ.15వేలు నగదు పారితోషంతోపాటు మెమొంటో, పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు రూ.5వేలు నగదు పారితోషకంతోపాటు మెమొంటోతో సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రతిభా పురస్కారాలను 2021-22 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ప్రముఖ సినీ నటుడు డాక్టర్ ఎస్.సుదర్శన్ పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని బనగానపల్లె పట్టణ శివార్లలో గల ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్ నందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## మా మ్యాన్‌ఫెస్టోతో విజయం మాదే

కోవెలకుంట్ల, జూన్ 4, ప్రభాతవార్త

పేదలకు అనుగుణంగా రూపొందించిన మ్యాన్‌పోస్టోతో ఇక విజయం మాదేనని తెలుగు దేశం పార్టి మండల పార్టి అద్యక్షులు అమదాలమద్దిలేటి, పార్టి రాష్ట్ర కార్యదరి ్శ గడ్డంరామకృష్ణారెడ్డి మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి బిజినవేములు పార్టి నేత జి.వృశేనయ్యలు అన్నారు. అదివారము స్థానిక పార్టి కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకము చేశారు ఈసందర్భముగా నాయకుల మాట్లాడుతూ రాబోవు 2024ఎన్నికల కోసం మా నాయకుడు చంద్రబాబు నాయకుడు పేదలందరి అశాజనకంగా మ్యాన్‌పెస్టోను రూపిందించాడని చెప్పారు. రైతు రాజ్యాంలో రైతుకు ఏడాదికి రూ 20000 సహాయం అలాగే మహిళలక తల్లి వందనము పేరు ఏడాదికి రూ 15000 అందించడమే కాకుండా ప్రతి మహిళకు నెలకు 1500 అందిస్తామని చెప్పారు. అలాగే నిరుద్యోగుకు రూ 3000 అలాగే ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా మహిళలకు అర్టిసి ఉచితంగా ప్రయాణము అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమలో

## మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, జూన్ 4, ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు మల్లప్ప స్వామి, మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. బళ్లారికి చెందిన మహిళా భక్తురాలు ప్రతి మెట్టుకు బండారు, కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. భక్తుడు సాష్టాంగ నమస్కారం చేస్తూ గిరిపైకి ఎక్కాడు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించాలి

**నంద్యాల టెక్కె, జూన్ 04, ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎంఎల్ ఆర్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రవిరాజ్ మాట్లాడుతూ ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద ఘటనలో వందలాది మంది చనిపోవడం, వేలాదిమంది క్షతగాత్రులు కావడం ఎంతో బాధకరమని అన్నారు. ప్రధాని మోదీ రైళ్ల వేగం పెంచుతామంటూ ప్రకటనలు ఇచ్చారని దానికి తగ్గట్టుగా పటిష్ట చర్యలుచేపట్టడంలో విఫలమయ్యారని ఇప్పటికైనా రైళ్ల వేగాన్ని తగ్గించి ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు తూతూమంత్రంగా సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి మృతులకు ఎక్స్‌గ్రేషియో ప్రకటించి చేతులు దులుపుకోవడం సాధారణంగా మారిందన్నారు. ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో వైఫల్యం కనపడుతోందని, ఏపీకి చెందిన వందమందికి పైగా మృతిచెందినట్లు వార్తలు రావడం బాధ కలిగిస్తుందన్నారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని గాలి రవిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు.

## టీటీడీ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు

**ఆదోనిలీగల్, జూన్04, ప్రభాతవార్త ;** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సేవలు అందించారు. వంట, వార్పు చేయడం, భక్తులకు అందించడం, భక్తులను క్యూలైన్లలో వచ్చేలా చూశారు. కార్యక్రమం విజయవంతంలో వలంటీర్లు భాగస్వాములయ్యారు. వలంటీర్ల సేవలను ప్రజలు మెచ్చుకున్నారు.

## ఇంటర్ పేద విద్యార్థికి చదువుకోసం అర్థికసాయం

నంద్యాల హాస్పటల్, జూన్ 4, ప్రభాతవార్తః

చదువుకోవాలన్న తపన ఉన్నప్పటికి అర్థిక పరిస్థితులు అడ్డంకికావడంతో చదువు అపేయాలనుకున్న ఆ పేద విద్యార్థికి అనన్య శ్రీటీం సభ్యులు ఆర్థికసాయం అందించి కళాశాలలో చేరి ్పంచడం ఆనందించదగ్గ విషయం. వివరాల్లోకి వెళ్లితే పట్టణంలోని జగ్జజీవన్ నగర్‌లో నివాసం ఉంటున్న వినయ్ అనే విద్యార్థి 10వ తరగతిలో 524 మార్కులు సాధించారు. ఇంటర్‌లో చేరడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్కూల్ టీచర్ అనుషా ద్వారా విషయం తెలుసుకున్న టీం సభ్యులు కళాశాలలోచేర్పించి చదువుకోవడానికి ఆర్థికసాయం చేస్తు_న్నట్లు తెలిపారు. అనుషా అనన్య టీం సభ్యులను సంప్రదించగా గ్రూప్ సభ్యులు తండ్రిలేని వినయ్‌ని చదివించడానికి తల్లి రత్నకు రూ.10 వేలు ఆర్థికసాయాన్ని పుస్తకాలను, నిత్యావసర సరుకులను అందజేశారు. ఇంటర్ చదువుకు అవసరమైన నగదు మొత్తాన్ని అనన్య టీం సభ్యులు వసుమతి, శాంతకుమారి, భాగ్యశ్రీ, జానకీ, అనుషాలకు అభినందనలు, కృతజ్ఞతలు వినయ్ తెలిపారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు మరింత అర్థికసాయం చేసేందుకు అనన్య టీం సభ్యులు ముందు ఉంటారని నిర్వాహకురాలు వసుమతి తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి చల్లా విఘ్నేశ్వరరెడ్డి

**అవుకు, జూన్4, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కొండనాయునిపల్లె గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డిలు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆదివారం హాజరయ్యారు. చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, చల్లా విఘే ్నశ్వరరెడ్డిలను కొండమనాయుని గ్రామ పెద్దలు అశేష జనవాహిని మధ్య మేళతాళాలతో బాణసంచా మధ్య ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

## వైభవంగా ఏరువాక పౌర్ణమి

**గోనెగండ్ల జూన్ 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్ళి, ఐరన్‌బండ, హెచ్ కైరవాడితో పాలు ఆయా గ్రామాల్లో ఏరువాక పౌర్ణమి వేడుకలు రైతులు, ప్రజలు ఘనంగా జరుపుతున్నారు. ఉదయాన్నే రైతులు తమ ఇండ్లలోని వృషబాలకు స్నానం చేయించి. రంగులు వేశారు. పూలతో అలంకరించారు. వృషభాలను దేవాలయాల దగ్గరకు తీసుకెళ్లి పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిండి వంటకాలను వృషభాలకు తినిపించారు. సాయంత్రం వృషభాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో ఊరేంగింపు చేశారు. పారువేట ఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ తిమ్మారెడ్డి ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. హెచ్ కైరవాడిలో ఏరువాక పౌర్ణమి పండుగా సందర్భంగా స్లోబైక్ రెసు నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు, టీడీపీ ప్రధాన ఉపాధ్యక్షుడు తిమ్మారెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో స్లో బైక్ రెసును నిర్వహించారు. మొదటి బహుమతి రూ.3016వేలు, రెండవ బహుమతి రూ.2016, మూడో బహుమతి రూ.1016 గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డుకు గ్రావెల్ వేయించిన సర్పంచ్

**హొళగుంద, జూన్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో సర్పంచ్ చలవాది రంగమ్మ 1వ వార్డు బొడ్రాయి వద్ద రోడ్డుకు గ్రావెల్ వేయించారు. ఆమె మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని బొడ్రాయి వద్ద ఎద్దుల పారువేట నిర్వహించే ప్రాంతం కావడంతో ఎద్దులు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో రోడ్డుకు గ్రావెల్ వేయించడం జరిగిందన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామస్తులు, రైతులు వేసిన పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ చలవాది రంగమ్మ, సర్పంచ్ తనయుడు పంపాపతిలో దేవుడిని ప్రార్థించారు.

## ఘనంగా గోదుమారి ఎల్లమ్మ తిరుణాల

**వెల్దుర్తి, జూన్4, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని రామళ్లకోట రోడ్డులో గల గోదుమారి ఎల్లమ్మ ఆలయంలో తిరుణాల మహోత్సవం అశేషభక్తుల నడుమ నిర్వహించారు. అమ్మవారికి భకు_లు ప్రత్యేక పూజలు చేశారు. ఏరువాకపౌర్ణమి సందర్భంగా ప్రతి ఏడాది ఈ ఆలయంలో తిరుణాల జరుపడం ఆనవాయితీ అన్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదానంను ఏర్పాటుచేశారు. గ్రామపెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

**ప్యాపిలి జూన్4ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో టిడిపి విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని డోన్ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో ఆదివారం ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని టిడిపి ఆద్వర్యంలో పోలాలను దున్నే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పేర్లు చెప్పి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను వైకాపా ప్రభుత్వం మోసం చేస్తున్నదని ద్వజమెత్తారు. వచ్చే చంద్రన్న ప్రభుత్వం రైతులకు ప్రతి సంవత్సరం ఇరవై వేల రూపాయలు, పంటలకు గిట్టుబాటు ధరలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందిస్తామని తెలిపారు. ఇన్‌పుట్‌సబ్సిడి, పంటల భీమా సౌకర్యం కల్పించి అన్నదాతలకు భరోసాను కల్పిస్తామని ప్రకటించారు. రైతులకు ద్రోహం చేస్తున్న వైకాపా ప్రభుత్వాని ్న కలుపుతీసినట్లు తీసేసి చంద్రన్న ప్రభుత్వాన్ని స్థాపించాలని కోరారు. డోన్ నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేస్తామని, టిడిపి విజయం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హలంను చేతపట్టి పోలాలను దుక్కి చేశారు. టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కాటమయ్య, మండల టిడిపి అధ్యక్షులు రామసుబ్బయ్య, మాజీ ఎమ్పీపి ఆర్ఇ.రాఘవేంద్ర, గడ్డం అంకిరెడ్డి, మురళిక్రిష్ణగౌడు, ఆర్ఇ.నాగరాజు, గొల్ల రామ్మోహన్, సుధాకర్‌గుప_ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి

**ఆదోని, జూన్ 4, ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, స్త్రీ, చిన్న పిల్లల ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్, జైభీమ్ యూత్ సభ్యులు కుమార్, బజరంగదళ్ జిల్లా కన్వీనర్ రవిశంకర్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రెవెన్యూ భవన్‌లో ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఆదోని మండలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిల్లో కనీసం మౌలిక వసతులు లేక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో శానిటేషన్ చాలా ఘోరంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల రూపాయలు ఖర్చు పెడుతుంటే ఏజెన్సీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల లక్ష్యం నెరవేరడం లేదన్నారు. మౌలిక వసతులైన బెడ్లు, బాత్ రూంల కల్పన కూడా ఘోరంగా ఉందన్నారు. రోగులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంలో అధికార యంత్రాంగం మరియు ఆసుపత్రుల పాలక మండలిలు విఫలమవుతున్నాయన్నారు. ప్రమాదాల్లో చేతులు, కాళ్లు విరిగిన వారిని కూడా కర్నూలుకు రెఫర్ చేయడం దారుణంగా ఉందననా ్నరు. అలాంటి కేసుల పరిష్కారం దిశగా ఆసుపత్రి సూపరింటెండెంట్ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. మెరుగైన వసతుల కల్పన కొరకు ఉన్నతాధికారులకు లేఖలు కూడా రాయడం లేదని ఆరోపించారు. ఉన్న వైద్య పరికరాలను కూడా సరైన పద్ధతుల్లో సద్వినియోగం చేయడం లేదన్నారు. ఏరియా ఆసుపత్రి, స్త్రీ, శివు ఆసుపత్రుల్లో డైట్ కాంట్రాక్టర్ రోగులకు సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించకపోతుంటే సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆసుపత్రుల పనితీరుపై పర్యవేక్షణ జరిపి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగంలో మార్పు రాకపోతే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తస్లీమా, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు న్యాయవాది లోకేష్, జైభీమ్ యూత్ సభ్యులు ఎల్లప్ప, నరసింహులు, ఎన్ఆర్ఐ నాగేష్, రఘు, రాజారంగా, బసవరాజు, వలి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జీడీపీలో అడుగంటుతున్న నీరు



**గోనెగండ్ల జూన్ 4 ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టులో నీరు అండుగంటిపోతుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1.6టీఎంసీ నీరు మాత్రమే ఉంది. జూన్ నెల ప్రారంభమయినప్పటికీ ఇంత వరకు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరకపోవడం పట్ల ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది జూన్ నెల 15 నాటికి దాదాపు 2టీఎంసీ వరదనీరు వచ్చి చేరింది. గాజులదిన్నె ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 4.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో నీటి నిల్వ 1.6 టీఎంసీలు నీరు మాత్రమే జాలాశయం ఉన్నట్లు గాజులదిన్నె ప్రాజెక్టు ఏఇ మహమ్మద్ అలీ తెలిపారు .

## విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం

కర్నూలు విద్య, జూన్ 4, ప్రభాతవార్తః

కర్నూలు జిల్లా గ్రంథాల సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ నందు ఈనెల 8-05-2023 నుంచి విద్యార్ధులకు జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం తరగతుల్లో భాగంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ ్యక్షులు శ్రీ కెజి గంగాధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లవేళలా ఇక్కడున్న పుస్తకాలను పత్రికలను చదివి విజ్ఞానవంతులై అభివృద్ధిలోకి వెళ్లాలని చెబుతూ వివరించారు. ఈరోజు ఉదయం 8 గంటల నండిచ మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థులకు డిటి ఉశేన్‌పీరా, డిప్యూటి లైబ్రేరియన్ వి పెద్దక ్క గ్రంథాలయ అదధికారులు వజ్రాల గోవిందరెడ్డి, ఎస్ బాష చిన్నారులకు కథలు చెప్పడం జరిగింది. రామకృష్ణా సేవా సమితి నుండి ముంతాజ్ బేగం విద్యార్థులకు అల్లికలు, కుట్లు, పత్రికలు చదివించారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో రిటైర్డు లెక్షరర్ దస్తగిరి, వజ్రాల గోవిందరెడ్డి, ఎస్ బాష, ఈశ్వరమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి రూ.40వేలు విరాళం

దేవనకొండ, జూన్ 4, ప్రభాతవార్త :

మండల పరిధిలోని నేలతలమర్రి గ్రామంలో చర్చి నిర్మాణం కోసం రూ.40వేలు విరాళం అందచేసినట్లు టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. గ్రామానికి ఎస్‌సి కాలనీ పెద్దలు, యువకులు చర్చి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అడుగగా తనవంతు సహాయంగా విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు ఎస్‌సి కాలనీవాసులు విజయభాస్కర్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజుగౌడ్, గొల్ల వెంకటేష్, పాస్టర్ జాన్సన్, ఒంటెల రంగన్న, గతికల్లు రంగన్న, సుకలి, రంగస్వామి, నారాయణ, దినకర్, ప్రసాద్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఏరువాక పౌర్ణమి

హొళగుంద, జూన్ 4, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన హొళగుందలో ఏరువాక పౌర్ణమి పండుగ రైతులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు సంబంధించిన అతి పెద్ద పండుగ అని దీనినే జ్యేష్ట పౌర్ణమి అనికూడా అంటారన్నారు. తొలకరి అసన్న మావగా దున్నడానికి సిద్దంగా ఉన్న పంట పొలాల్లో శుద్ధి చేసుకుని సేద్యం మొదలు పెట్టే ఉత్సవం ఏరువాక పౌర్ణమి అన్నారు. ఏరు పొంగి పొర్లడానికి చేసే పూజ అని కూడా అంటారన్నారు. ఏరువాక పౌర్ణమి రోజు భూమి, పశువులు, సేద్యానికి అవసరమయ్యే పనిముట్లు పూజిస్తారన్నారు. ప్రకృతిని పూజించే పండుగ ఏరువాక పౌర్ణమి అని జ్యేష్ట మాసంలో భూమిని దున్నడానికి ఎక్కువ ఇష్టపడతారన్నారు. భూమి వేడెక్కి ఉన్నప్పుడు తవ్వడం వల్ల అందులో నుంచి విష వాయువులు వెలువడుతాయనేది రైతుల నమ్మకమన్నారు. పూజ కోసం కొంచెం దున్ని వర్షం పడగానే తిరిగి సేద్యం పనులు రైతులు ప్రారంభిస్తారన్నారు. ఏరువాక పౌర్ణమి రోజున సేద్యం పరికరాలకు పూజ, గోపూజ నిర్వహిస్తారన్నారు. బెల్లం, బియ్యం, ఆవుపాలతో పులగం వండి పశువులకు ఆహారంగా పెడతామన్నారు. అలాగే సేద్యానికి అవసరమైన పరికరాలన్నింటికీ నాగలి, పార, కొర్ర, ఆకురాయి వంటి వాటికి పూజలు చేస్తామని వారు పేర్కొన్నారు. సాయంత్రం ఎద్దులను పశువులను అలంకరించి గ్రామాల్లో ఊరేగిస్తామన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ఆస్పరి, జూన్ 4, ప్రభాతవార్త :** నేడు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సుంకర ఉమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాధ ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు జరిగే సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో విద్యుత్, తాగునీరు, రోడ్లు తదితర విషయాలపై చర్చిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపిటిసి

ఆలూరు రూరల్, జూన్ 4, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో ఎంపిటిసి మేకల యస్సప్ప తన అన్న పిల్లలకు ఆస్తి పంపకాలు చేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఎస్సప్ప మాట్లాడుతూ గత 30సం॥ల క్రితం తన అన్న మరణించడం జరిగిందని ఆ నాటి తన అన్న పిల్లలు మేకల తిక్కమ్మ, లక్ష్మిలను పెంచి పోషిస్తున్నాడన్నారు. వారిని పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు కూడా చేసినట్లు తెలిపారు. తన అన్నకు సంబంధించిన ఆస్తి మేకల తిక్కమ్మకు 8ఎకరాలు, లక్ష్మికి 4ఎకరాలు పంచి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే తిక్కమ్మ పొలంలో తన సొంత డబ్బుతో రెండు బోర్లు వేయించినట్లు తెలిపారు. అలాగే లక్ష్మి పొలంలో కూడా ఆదివారం తన సొంత డబ్బుతో బోరు వేయగా 200అడుగుల లోతులో 4ఇంచుల నీరు పడినట్లు ఎంపిటిసి ఏసప్ప, అల్లుళ్ల వీరేష్, గోవర్ధన్‌లు తెలిపారు. ఎంపిటిసి ఏసప్ప తన అన్న పిల్లలకు ఆస్తులు పంచి, పొలాల్లో బోర్లు వేయించి మానవత్వం చాటుకున్నాడని గ్రామస్తులు అభినందించారు.

## ఆవాజ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

నంద్యాల టెక్కె, జూన్ 04, ప్రభాతవార్త:

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన భాజపా ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రెజ్లర్లుకు సంఘీభావంగా నంద్యాల పట్టణంలోని ఎన్జీఓ కాలనీలోని సీపీఎం కార్యాలయం నుండి సాయిబాబానగర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ ్యుడు ఎస్ఏ.బాబుల్లా మాట్లాడుతూ బేటీ బచావో - బేటీ పడావో అంటూ నినదించే ప్రధాని మోదీ సొంతపార్టీ ఎంపి మహిళా క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. భారతదేశం తరుపున క్రీడల్లో బంగారు పతకాలు సాధించి దేశ కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చిన రెజ్లర్లు న్యాయం చేయాలని దిల్లీ నడివీధుల్లో పోరాటం చేస్తుంటే వారిపైకి పోలీసులను ఉసిగొల్పి క్రీడాకారులపై దాడుల చేయడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ఎంపి బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకుని పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబూబకర్, మస్తాన్‌వలి, సహ కార్యదర్శి సద్దాంహుస్సేన్, ఆవాజ్ నాయకులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీ విజేతలకు బహుమతులు

దేవనకొండ, జూన్ 4, ప్రభాతవార్త :

దేవనకొండ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు గ్రంథాలయ అధికారి ఎ అశోక్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. అనంతరం మండల కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయం రావడానికి అలవాటు చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం వలన మేధాశక్తి పెంపొందుతుందన్నారు.

## కురువ సంఘం ఆధ్వర్యంలో పురస్కారాలు

**హొళగుంద, జూన్ 4, ప్రభాతవార్త :** ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కురువ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులు నగదు, ప్రసంశపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ మండలంలో పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 57మంది విద్యార్థులకు అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, ఎక్సైజ్ సిఐ మంజుల, కురువ సంఘం పెద్దలు మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. పిల్లలు తమ వెంట పనులకు తీసుకెళ్లకుండ మంచి విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాల్సిన భాద్యత తల్లిదండ్రులదేనన్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిని నెరణికి గ్రామ విద్యార్థి శ్రీకాంత్ 510మార్కులు సాధించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు పుల్లన్న, గడ్డం రామకృష్ణ, శివన్న, వెంకటేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏం కొనలేం... ఏంతినలేం..!

- కొండెక్కిన కూరగాయలు..
- భారీగా పెరిగిన కూరగాయల ధరలు..
- ఆందోళనలో సామన్య మధ్యతరగతి జనం..

**గోనెగండ్ల జూన్ 4 ప్రభాతవార్త**

మార్కెట్‌లో కూరగాయల ధరల పట్టిక చూస్తే పట్టపగలే చుక్కలు కనిపిస్తాయి... ఏది కొనాలన్నా.. కొండెక్కి కూర్చున్నాయి.సామన్య పేద,మధ్య తరగతి కుటుంబాలకు అందని ద్రాక్షలా మారియి.వర్షం వస్తే ఒకష్టం...రాకపోతే మరోకష్టం.. అంతా బాగుంటే మార్కెట్‌లో మాయగాళ్ల మోసం.. ధరల దరిద్రం.. పట్టించుకోని ప్రభుత ్వం..మధ్యలో నలిగిపోయేది మాత్రం సామాన్య జనం. ఎండలతో పాటు కూరగాయల ధరలు మండిపోతుడడంతో సామాన్యలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎండల తీవ్రతవల్ల సాగునీరు లేక పంటల దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది.గత రెండు వారాలుగా కూరగాయలు ధరలు అమాంతంగా ధరలు పెరుగుతున్నాయి.దిగుబడులు తగ్గడం వల్లే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు అంటున్నారు.ఇలాగైతే





ఎలా బతకాలని సామాన్యలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం మాత్రం ధరల నియంత్రణపై చేయడంలో శూన్యం. గోనెగండ్ల మండలంలోని కూర గాయలు పండిన పంటని ఎమ్మిగనూరు, ఆదోని, కర్నూలు,హైదరాబాద్,రాయచూర్, ప్రాంతాలకు తీసుకు వెళుత్తారు.మార్కెట్ వ్యాపారులు రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసి సంతలో అమ్ము తున్నారు. వంటలో వడేది ప్రధానమైన కూరగాయ టమోట కూడా అకాశానికి అంటింది.టమోట ఒకకీలో రూ.40 ధర పలుకుతుంది.వంకాయలు రూ.60, బెండ కాయలురూ. 60,చెవులకాయలు రూ.60,కాకరకా యలు రూ.60, బీరకాయలు రూ.80, ఆళ్లగడ్డలు రూ.40, బీన్స్ రూ.60,బీట్‌రుట్ రూ.60,క్యారెట్టు రూ.60, కూరగాయల ధరలు పలుకుతున్నాయి. కూరగాయల ధరలు అదుపు చేసి సామాన్యలను అదుకొవాలని పలువురు కూలీలు,చిరు వ్యాపారులు వాపోయ్యారు.

**-సామాన్యులపై భారంః** ముల్ల మాబాషా ఐరన్‌బండ కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. నాలాంటి సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి వచ్చింది. కూరగాయలు కొనలంటేనే భయమేస్తోంది.కూరగాయల సంగతి మర్చిపోవాల్సి ందే. పేదలకు ఈ ధరలు చాలా భారంగా మారాయి.కారం మెతుకులతో అన్నం సరిపెట్టుకోవాలి. ధరల నియంత్రనకు అధికారులు కృషి చేయాలి .

# బైచిగేరిలో ఘనంగా ఏరువాక పండుగ వేడుకలు

**- పాల్గొన్న టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు**

**ఆదోని రూరల్,జూన్ 4,ప్రభాతవార్త**

మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి ఇంచార్ జ,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పాల్గొన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా మీనాక్షినాయుడు గుంటుకను చేతబట్టి దుక్కి దున్నాడు. అలాగే మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోను గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమికి పంట పొలాలు దున్నడానికి సిద్దంగా ఉన్నాయన్నారు. రైతులు తమ పంట పొలాలు శుద్ధి చేసుకుని సేద్యం మొదలు పెట్టారన్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా పడి రైతులకు పంట దిగుబడులు బాగా వచ్చి మంచి గిట్టుబాటు ధర ఉండాలని కోరుకున్నారు. నాలుగేళ్ల జగన్ పరిపాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే మహానాడులో చంద్రబాబునాయుడు టిడిపి మేనిఫెస్టోను ప్రకటించడం జరిగిందని ఈ మేనిఫెస్టో మహిళలు,రైతులు,నిరుద్యోగులకు మేలు జరిగే విధంగా పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18సం॥లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటిలో ఎంతమంది చదువుతుంటే అంతమంది పిల్లలకు ఏడాదికి రూ.15వేలు,దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం కింద మహిళలకు టికెట్టు లేని ప్రయాణం కల్పించడంవంటి బృహత్తర పథకాలను మహానాడు వేదిక సాక్షిగా ప్రవేశపెట్టడం సంతోషకరమన్నారు. అన్నదాత పథకం కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం,నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు,ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు భూపతి నాయుడు,తెదేపా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, రంగస్వామి నాయుడు,బాబు నాయుడు, రంగన్న, బుద్దారెడ్డి, శివప్ప, తిమ్మప్ప, అయ్యన్న,శేషిరెడ్డి,బసవరాజు,విశ్వనాథ్‌గౌడ్,లోకనాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రవి,జైరామ్,ప్రహల్లాదరెడ్డి,గ్రామ నాయకులు ధనసింగ్, రాముడు, లక్ష్మన్న,వీరాంజి,హనుమాన్ సింగ్,తదితరులున్నారు.



# టీడీపీ హయాంలో అనర్హులకు పథకాలు

**- మాజీ ఎమ్మెల్సీ గంగుల**



**చాగలమర్రి,జూన్4,ప్రభాతవార్త:** గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలన్ని జన్మభూమి కమిటీల పేరుతో అనర్హులైన టీడీపీ కార్యకర్తలకు అందజేశారని జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత అర్హులైన లబ్దిదారులకు పథకాలు నేరుగా అందుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండల అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు తన స్వగ్రామమైన తోడేళ్లపల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఆయనకు ఎంపిపి కుటుంబ సభ్యులతో కలిసి ఘనస్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు.రుణమాఫీ పేరుతో రైతులను నయవంచన చేశారన్నారు.అలాగే రూ.2వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పిన చంద్రబాబు నాయుడు మళ్లీ అబద్దపు మేనిఫెస్టోను ఎవరు నమ్మే స్థితిలో లేరన్నారు.మా జగనన్న ప్రభుత్వంలో గత నాలుగేళ్లుగా ప్రజలు నేరుగా సంక్షేమ పథకాలు అందుకుంటున్నారన్నారు.ఈ ఏడాది మార్చినెలలో అకాల వర్షాలకు ధాన్యం తడిచి నష్టపోయిన నియోజకవర్గ రైతులకు రూ.2.80కోట్ల నష్టపరిహారం అందిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్,వైస్ చైర్మన్ నాయబ్ రసూల్,వైసీపీ నాయకులు రమేష్‌రెడ్డి,రామిశెట్టి బలరాముడు,సర్పంచ్ గోవిందయ్య,శ్రీనివాసులు, ఉపసర్పంచ్ సోహేల్,ముల్ల ఖాదర్ బాషా,మండల కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీమ్,బొల్లవరం శ్రీనివాసరెడ్డి,లక్ష్మిరెడ్డి,అంకాలరెడ్డి పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ నాయకులు



**కౌతాళం, జూన్04, ప్రభాతవార్త ;**

టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆదివారం మంత్రాలయం టీడీపీ బీసీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, ముత్తురెడ్డి, రామిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, లక్కే గోవిందు, హాల్వి సిద్ధప్ప తదితరులు కలిశారు. మంత్రాలయం నియోజకవర్గం గురించి టీడీపీ పార్టీలో నెలకొన్న పరిస్థితుల మీద సుదీర్ఘంగా చర్చించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# వ్యవసాయశాఖ ప్రక్షాళన చేపట్టిన కలెక్టరు

- కలెక్టరు అకస్మిక తనిఖీలో అనేక అక్రమాలు వెలుగులోకి -రహస్య విచారణ
- ఏఓ బదిలీ, మరో అధికారి సస్పెన్షన్‌కు రంగం సిద్ధం







**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్తః**

నంద్యాల జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వ్యవసాయశాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. శనివారం జిల్లా కేంద్రమైన నంద్యాల్లో కలెక్టరు అకస్మిక తనిఖీలతో ఎరువుల, విత్తనాల దుకాణాదారులు బెంబేలెత్తారు. ఒక దుకాణంలోకి కలెక్టరు వెళ్లగానే మిగిలిన దుకాణాదారులు షట్టర్‌లు మూసివేసుకొని వెళ్లిపోయారు. దీంతో వ్యవసాయ అధికారుల పాత్ర ఉందని గమనించిన జిల్లా కలెక్టరు మండల వ్యవసాయ అధికారి స్వప్నికను అవుకు మండలానికి అకస్మికంగా రా త్రికి రాత్రి బదిలీచేశారు. మరో కీలకమైన అధికారిపై వేటుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. పరిపాలన సౌలభ్యంలో భాగంగా నంద్యాల ఏఓ అవుకుకు బదిలీ కాక అవుకు ఏఓ ప్రసాద్‌రావును నంద్యాలకు బదిలీ చేశారు. అకస్మిక తనిఖీల ప్రభావంతో ఈ ఎఫెక్టు జరిగినట్లు తెలుస్తోంది. నంద్యాల జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభ నేపధ్యంలో ఎరువులు, విత్తనాలు, బ్లాక్‌మార్కెట్‌పై కలెక్టరు ప్రత్యేక దృష్టిపెట్టినట్లు సమాచారం. గత ఏడాది ఖరీఫ్‌సీజన్‌లో నకిలీ విత్తనాలతో వేలాది హెక్టార్లలో పంటలు దిగుబడి రాక జిల్లాలోని రైతులు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు. వీటన్నింటిపై జిల్లా కలెక్టరు సంక్షిప్తంగా, రహస్యంగా విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని బాలాజీ కాంపె ్లక్స్‌లోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసమయంలో మిగిలిన దుకాణాదారులు మూసివేశారు. వ్యవసాయ అధికారులు ఫోన్లు చేసి షాపు యజమానులను తెరవమని చెప్పినప్పటికి తెరువకపోవడం ఇందులో వ్యవసాయ అధికారుల పాత్ర ఉందన స్పష్ట మయింది. గత ఏడాది ఎరువుల దుకాణాల్లో నకిలీ ఎరువులు, విత్తనాల దుకాణాల్లో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా అమ్ముతున్నారని వ్యవసాయశాఖ అధికారులు మాముళ్ళ మత్తులో జోగుతున్నారన్న అరోపణలు అధికంగా వినిపించాయి. నంద్యాల జిల్లా కేంద్రంగా ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారన్న విషయాలను తెలుసుకున్న జిల్లా కలెక్టరు నాలుగు నెలల క్రితం ఎరువుల గోడౌన్లపై జిల్లా ఉన్నతాధికారుల బృందం అకస్మిక తనిఖీలు చేపట్టారు. నంద్యాల్లో ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాల పాత్రలో నలుగురు కీలకపాత్ర వహిస్తున్నట్లు సమాచారం. ఎరువుల బ్లాక్ మార్కెట్, నకిలీ విత్తనాలు, నకిలీ విత్తనాల సరఫరాపై కలెక్టరు ఉక్కుపాదం మోపారు. కలెక్టరు అకస్మికతనిఖీలో పలు అసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఎరువుల దుకాణాలపై వ్యవసాయశాఖ పట్టు కోల్పోతున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈశాఖను ప్రక్షాళన దిశగా కలెక్టరు చర్యలు తీసుకోవడం పలువురు రైతులు అభినందిస్తున్నారు. ఈవిషయంపై ప్రభాతవార్త నంద్యాల ఏడిఎ రాజశేఖర్‌ను సంప్రదించగా విషయాన్ని మా దృష్టికి రాలేదని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావును అడగాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావుకు పలుమార్లు ఫోన్‌చేసినప్పటికి స్పందన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లాస్థాయి అధికారి వివరణ కోసం ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్‌చేయపోవడం లోని అంతర్యమేమిటో

# వైసీపీ నుంచి టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక

**బండిఆత్మకూరు, జూన్ 4, ప్రభాతవార్తః**

మండలంలోని పార్నపల్లె గ్రామంలో టిడిపి నాయకులు బుల్లెట్ రాఘవరెడ్డి, మురళమోహన్‌రెడ్డి ఎన్ రాఘవరెడ్డి పి జనార్థన్‌రెడ్డి, బి రాంమోహన్‌రెడ్డి అధ్వర ్యంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి 50 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపుకోసం కృషిచేయాలని ప్రతికార్యకర్తకు నేను అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బుడ్డా తెలిపారు. ఈకార్యక్రమంలో నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల సురేష్‌రెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, వెంగళ్‌రెడ్డి పేట శ్రీనివాసులు, కంచర్ల మనోహర్ చౌదరి, గొట్టిపాటి నాగరాజు,అబ్దుల్ అజీస్, పిక్కిలి వెంకటరమణ, కరిముల్లా, హాబిబుల్లా, శ్రీకాంత్, రమణ, చిందుకూరు విక్రమ్, మనోహర్, షరీఫ్, రఫీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రాతకోటదళిత కాలనీలో చినుకుపడితేచాలు రోడ్లు చిత్తడే చిత్తడి..!

**పగిడ్యాల, జూన్ 4,ప్రభాతవార్త**

ప్రజల సౌకర్యార్థం లక్షలాధిరూపాయలు వెచ్చించి సిసిరోడ్లువేశారు. అయితే రోడ్లు నిర్మా ణం నేపథ్యంలో రోడ్లకు ఇరుపైపుల డ్రైనేజి కాలువలు నిర్మాణం చేపట్టనందున కొద్దిపాటి వర్షం పడితేచాలు రోడ్లపై నీరు నిల్వవుండంతో చిత్తడిచిత్తడిగా కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకు నిదర్శనం. పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట దళిత కాలనీలలో చినుకు పడితేచాలు చిత్తడే చిత్తడి కావడంతో అయా కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. సిసిరోడ్లు వేస్తున్ననేపథ్యంలో రోడ్లకు



ఇరుపైపుల డ్రైనేజి కాలువలు నిర్మాణం విస్మరించడంతో కొద్దిపాటి వర్షంపడితేచాలు వర్షంనీరు పల్లప్రాంతంలో రోడ్డుపై నిల్వవుండంతో నానాయాతన పడుతున్నారు. సిసి రోడ్లువేసినా ఇబ్బందులు తప్పాప్రయోజనం ఏమాత్రం లేదని అయా కాలనీవాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన రోజుల్లో సిసి రోడ్డుపై వర్షంనీరు నిల్వవుండటంతో " రెక్కాడితేగానీ డొక్కనిండనీ " నిరుపేదలు పొద్దస్తమానం పొలంపనులకు వెళ్లి రాత్రివేళల్లో కిరాణ్‌షాపులకు వెళ్లి నిత్యావసరకులు తెచ్చుకొనేందుకు రోడ్లపై వెళ్లేందుకు సత మతమై పోతునా మ్నని కాలనీవాసులు తెలిపారు. ఇప్పట ికైనా సంబంధితఅధికారులు స్పందించి సిసి రోడ్లకు ఇరువైపుల డ్రైనేజి కాలువల నిర్మాణం చేపట్టాలనీ కాలనీవాసులు

# మండలంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**- బందోబస్తు పర్యవేక్షించిన డిఎస్‌పి**



**మంత్రాలయం,జూన్ 4,ప్రభాతవార్త:**

మంత్రాలయం మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ముఖ్యంగా మండల పరిధిలోని రచ్చుమర్రి, మాలపల్లి, సుంకేశ్వరి, పరమాన్‌దొడ్డి, వగరూరు, వి.తిమ్మాపురం, బూదూరు, సూగూరు, చిలకలడోణ, కల్లుదేవకుంట, మంత్రాలయం, చెట్నహళ్ళి, రాంపురం,52-బసాపురం తదితర గ్రామాల్లో ఈ పర్వదిన వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఉదయం ఆయా దేవతలకు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.సాయంత్రం ఎద్దుల పారువేటలో భాగంగా ఎద్దుల పరుగుపందేలు నిర్వహించారు.మంత్రాలయంలో నిర్వహించిన ఎద్దుల పరుగుపందెంలో డిఎస్‌పి సీతారామయ్య,సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ కిరణ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పరుగుకుండా ఈ వేడుకలను జరుపుకున్నారు.ఆయా గ్రామాల సర్పంచ్‌లు భీమయ్య,ముక్కరన్న తదితరులు పాల్గొన్నారు.

# లారీ బైక్ ఢీ- యువకునికి తీవ్రగాయాలు..!

- ఐదు రోడ్లు కలిసే వేళ స్పీడ్ బ్రేకర్లు వేయకపోవడంతో తరచూ ప్రమాదాలు...
- స్పీడ్ బ్రేకర్లు వేయాలంటూ స్థానికుల ఆవేదన..



**వెల్దుర్తి,జూన్4,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని రామళ్లకోట రోడ్డులో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి వద్ద లారీ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో నరసింహులు అనే యువకుడికి తీవ్ర రక్తగాయాలు అయ్యాయి.ఆ యువకుడు మరొకరితో కలిసి గ్రామంలోని సంతబజార్ నుంచి రెడ్డివీధి మీదుగా రామళ్లకోట రోడ్డుపైకి ద్విచక్రవాహనం పోనిచ్చాడు.అయితే రామళ్లకోట వైపు నుంచి వస్తున్న లారీ ఆ బైక్‌ను ఢీకొట్టగా ఆ బైక్ లారీ కింద ఇరుక్కుపోయింది.ఆ యువకుడు కొంత దూరం వరకు



బైక్ కింద రోడ్డుపై నలుగుతూ లారీతో పాటు ముందుకు రాగా అతని వీపు బాగం,ఎడమ మోచేతి వద్ద నుజ్జునుజ్జు అయి తీవ్ర రక్తగాయాలు అయ్యాయి.ఆ యువకుడు తీవ్ర రక్తస్రావంతో రోడ్డుపై అల్లాడుతుండగా కాలనీవాసులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి అతనికి నీరు త్రాపి ధైర్యం చెప్పారు.ఇంతలో ఈ విషయం తెలుసుకున్న వెలు ్దర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి పోలీస్‌సిబ్బందిని ప్రమాద సంఘటనస్థలానికి పంపి గాయపడిన యువకుడిని స్థానికులు కుటుంబసభ్యుల సహకారంతో ఆటోలో వెల్దుర్తిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రానికి తీసుకు రాగా అక్కడ వైద్యసిబ్బంది ప్రథమచికిత్స అందించాక మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఆ యువకుడిని తరలించారు.అయితే స్థానికులు,ప్రజలు మాత్రం ఎల్లమ్మగుడి, రామళ్లకోట రోడ్డు,రెడ్డివీధి,పశులోని దేవాలయం,పాతబస్టాండ్ ఇలా 5 రోడ్లు కలిసే చోట రోడ్డు కాంట్రాక్లర్లు స్పీడ్‌బ్రేకర్లు వేయకపోవడంపై తీవ్ర ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికే పాఠశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు,ఇలా చాలా మంది ఇదే స్థలంలో రోడ్డు ప్రమాదాలకు గురై గాయపడిన మాట వాస్తవం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు స్పందించి స్పీడ్‌బ్రేకర్లు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రేమ పేరుతో.. మోసం..!

- ఒక అమ్మాయితో ప్రేమాయణం..మరో అమ్మాయితో జంప్..
- ఆత్మహత్య యత్నానికి పాల్పడిన యువతి
- మరో అమ్మాయితో జంప్ అయిన ప్రియుడు
- న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన యువతి

**హాలహర్వి,జూన్ 4,ప్రభాతవార్త**

నువ్వే నా సర్వస్వమని నువ్వు లేక నేను ప్రాణాలతో ఉండలేనని మాయమాటలు చెపి ్ప ఓ యువతిని తన వలలో వేసుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని ప్రమాణం చేశాడు. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని యువకుడు నమ్మబలికి ఓ యువతిని రెండు నెలల గర్భవతిని చేసి ప్రేమ పేరుతో మోసం చేసి మరో అమ్మాయితో జంప్ అయ్యాడు. ఈ ఘటన హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే హాలహర్వి మండలంలోని నిట్రవట్టి గ్రామ సచివాలయంలో శివయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. అదే సచివాలయంలో ఏఎన్ఎంగా రాజలక్ష్మి అనే యువతి ఉద్యోగం చేస్తుంది. వీళ్లిద్దరు కొన్ని రోజుల పాటు స్నేహంగా ఉండేవారు. ఆ స్నేహమే ప్రేమగా మారింది. ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివయ్య ఏఎన్ఎం రాజలక్ష్మికి ప్రేమిస్తున్నానని చెప్పి పెళ్లి చేసుకుని జీవితాంతం తోడుంటానని మాటిచ్చాడు. ఆ యువకుడి మాటలు నమ్మి ఏఎన్ఎం రాజలక్ష్మి తనకు కూడా శివయ్యను ఘాడంగా ప్రేమించింది. ఇలా వీళ్లిద్దరి ప్రేమ ప్రయాణం మూడేళ్ల పాటు సాగింది. ఏఎన్ఎం రాజలక్ష్మి ప్రస్తుతం 2నెలల గర్భవతి అయితే గత 6నెలల క్రితం ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివయ్యకు ఆలూరు సచివాలయం-3లో పనిచేసే ఓ మహిళా పోలీస్‌తో పరిచయం ఏర్పడింది. ఆ మహిళా పోలీస్‌తో కూడా శివయ్య ప్రేమాయణం సాగించాడు. ఈ విషయాన్ని గమనించలేక ఏఎన్ఎం రాజలక్ష్మి శివయ్యను నమ్మింది. శివయ్యతో తాను ప్రస్తుతం 2నెలల గర్భవతిని అని చెప్పింది. అయితే శివయ్య ఇందుకు నిరాకరించాడు. నేను సివిల్ చదువుతున్నాను సివిల్ అయ్యేంతవరకు నేను నిన్ను పెళ్లి చేసుకోలేనని వెంటనే అబార్షన్ చేసుకోమని శివయ్య 2నెలల నుంచి రాజలక్ష్మిని వేధింపులకు గురి చేశాడు. ఇందుకు రాజలక్ష్మి నేను అబార్షన్ చేసుకోలేను నన్ను కచ్చితంగా పెళ్లి చేసుకోవాలని పలుమార్లు గొడవ పడింది. శివయ్య మాత్రం పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో రాజలక్ష్మి మనస్థాపానికి గురై గత వారం రోజుల క్రితం ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించింది. ఇంట్లో నిద్రమాత్రలు తీసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన తోటి ఉద్యోగులు ఆమెను వెంటనే ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స అందించి ఆమె ప్రాణాలు కాపాడారు. రాజలక్ష్మి కోలుకుంది. శనివారం మరోసారి శివయ్య దగ్గరకు వెళ్లింది. తనను పెళ్లి చేసుకోమని వేడుకుంది. అయితే శివయ్య సరేనని ఆమెకు నచ్చచెప్పి ఆమెను నిట్రవట్టి సచివాలయంలో వదిలిపెట్టి శివయ్య ఆలూరు సచివాలయం-3లో




పనిచేస్తున్న ఓ మహిళా పోలీస్‌తో వెళ్లిపోయాడు. ఇది తెలుసుకున్న భాదితురాలు రాజలక్ష్మి శనివారం హాలహర్వి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి శివయ్యపై ఫిర్యాదు చేసింది. ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివయ్య తనను ప్రేమించి మోసం చేశాడని తనకు న్యాయం చేయాలని పోలీసుల ముందు వాపోయింది.

# రైతులకు నాసిరకం వేరుశనగ పంపిణీ

**- ఆవేదనలో అన్నదాత**

**తుగ్గలి,జూన్ 4,ప్రభాతవార్త :**



మండలంలోని పగిడిరాయి రైతుభరోసా కేంద్రంలో కొద్దిరోజుల క్రితం రైతులకు అందచేసిన సబ్సిడీ వేరుశనగ కాయలు నాసిరకంగా ఉన్నాయని పగిడిరాయి కొత్తూరు చక్రపాణి,గోవిందు,బి ఆనంద్, నాగభూషి రంగన్న అనే రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సబ్సిడీ ద్వారా రైతులకు అందచేసిన వేరుశనగ కాయలు ఒలిచేందుకు తాము సంచులను విప్పి పరిశీలించగా వాటిలో నాసి కాయలు ,రాళ్లు,తరకలు ఎక్కువ శాతం ఉన్నాయన్నారు. ముందుగా డబ్బులు చెల్లించి నాసిరకంగా ఉన్న కాయలను తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని అధికారులపై మండిపడ్డారు. విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వం నాణ్యతలేని కాయలను సరఫరా చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని దీనంతటికి అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమన్నారు. నాసిరకమైన విత్తనాలను భూమిలో వేస్తే మొలవని పరిస్థితి ఉంటుందని వారు ఆవేదన చెందారు. రబీలో 40శాతం సబ్సిడీ ఇస్తున్న క్వింటానికి రైతులు రూ.5580లు చెల్లించి వేరుశనగకాయలు తెచ్చుకోవడం జరిగిందన్నారు. అయినప్పటికీ నాసిరకం విత్తనాలతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోయారు. గతంలో ప్రభుత్వం సరఫరా చేసే వేరుశనగ కాయలు ఎంతో నాణ్యంగా ఉండేదని వారు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీ విత్తనాలు పొందాలంటే ముందస్తుగా డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని ఆతర్వాత ఇచ్చే కాయల్లో నాణ్యత ఉండడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వేరుశనగ కాయలు నాణ్యత లేకపోయినా రైతులు తీసుకోక తప్పడం లేదంటూ వారు మండిపడ్డారు. ఇప్పటికైనా అధికా రులు గమనించి రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని వారు కోరారు.